క్లుప్తంగా

ప్రమాద బీమా పత్రాల పంపిణీ



బీమా పత్రాలు అందజేస్తున్న భారతి సిమెంట్ మార్కెటింగ్ అధికారులు

బీబీనగర్: మండలంలోని తాపీ మేస్త్రీలకు భారతి సిమెంట్ పరిశ్రమ సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానికంగా నిర్మాణ రంగంలో మెళకువలు, పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మేస్త్రీలందరికీ భారతి సిమెంట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భారతి సిమెంట్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్‌రాజ్, టెక్నికల్ మేనేజర్ సునీల్, సేల్స్ ఆఫీసర్ రజినీకాంత్‌గౌడ్, ఎక్స్‌క్లూజివ్ డీలర్ పలుగుల శ్రీనివాస్, దీక్షిత్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : బెల్టు షాపులు నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం మహిళా సమాఖ్య కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సబిత, గుర్రం రాజమణి భాగ్యమ్మ, జయలక్ష్మి, మంగమ్మ,అంజమ్మ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

గుండాల : ఈ నెల 9, 10, 11న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న గ్రామీణ క్రీడోత్సవాల కరపత్రాన్ని గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ యాకన్న, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫోద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరివర్ధన్, కవి, శ్రీను, నాగిరెడ్డి, యాదగిరి, అంజయ్య, భా స్కర్, వెంకటరెడ్డి, పీఈటీ మహేష్, కిరణ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అదే విధంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివకుమార్, వైద్యుడు జయంత్‌కుమార్, ఉపాధ్యాయుడు ప్రసాద్‌రావు, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఆత్మకూరు(ఎం) : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ప్రతికంఠం వెంకటరామనర్సరాజు–మాణిక్యమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పి.పూర్ణచందర్‌రాజు, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, యా స ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, శంతన్‌రాజు, మురళీకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రికెట్ కిట్టు అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని రాంచంద్రాపురం గ్రామంలోని యువకులకు కాంగ్రెస్ నాయకుడు చల్లా తేజ గురువారం క్రికెట్ కిట్టు అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ ను పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ఆటో కార్మికుడు చింతల జహంగీర్‌ను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడమ పెంటయ్య, ఉపేందర్, సాయి, దుర్గాప్రసాద్, సిర్పంగ దినేష్, నవీన్ పాల్గొన్నారు.

నేషనల్ తైక్వాండో పోటీల్లో విద్యార్థికి గోల్డ్ మెడల్

తుర్కపల్లి: గోవాలో గత నెల 28, 29వ తేదీల్లో నేషనల్ తైక్వాండో పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఆకర్ష్ నేషనల్ తైక్వాండో పోటీల్లో గో ల్డ్ మెడల్, అండర్ – 20 వాలీబాల్‌లో గోల్డ్ మెడల్, బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించా డు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

భువనగిరిటౌన్ : పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కోర్‌కమిటీ సభ్యులు గణేశ్, చింతల శంకర్ మాదిగ, సుగుణ, రాములు, సీతారాములు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

వలిగొండ: ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మరింత బలోపేతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ అన్నారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పల్లెర్ల రాంచంద్రం, దుబ్బ దానయ్య మాదిగ, అంజయ్య మాదిగ, భిక్షపతి, మహేష్, శివకుమార్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణానికి రావి నారాయణరెడ్డి పేరు పెట్టాలి

భువనగిరి రూరల్ : మండలంలోని రాయగిరిలో నిర్మించ తలపెట్టిన క్రీడా ప్రాంగణానికి స్వాతంత్ర్య సమరయోధుడు రావి నారాయణరెడ్డి పేరు పెట్టాలని కోరుతూ రావి నారాయణరెడ్డి సేవా సంస్థ ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చెరుకుపల్లి సీతారాములు, రావి సుఖేష్‌రెడ్డి, తిరుమణిదాసు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలకు బ్రేక్



సిరిపురం పాఠశాల వద్ద వేసిన స్పీడ్ బ్రేకర్లు



శివారులో మూలమలుపు వద్ద అమర్చిన స్టడ్స్

- మూలమలుపుల వద్ద స్టడ్స్, సైడ్‌మార్కింగ్
- వాహనదారులకు తొలగనున్న ఇబ్బందులు

రామన్నపేట: రోడ్లపై ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇటీవల మరమ్మతులు చేసిన రోడ్ల వెంట ఉన్న మూలమలుపులు, జన సామర్థ్యం ఎక్కువగా ఉండే చోట్ల, స్కూల్ జోన్‌లలో హైవేల తరహాలో రిఫ్లెక్టింగ్ గ్లాస్ బెడ్స్, సైడ్ మార్కింగ్ చేశారు. రామన్నపేట మండల కేంద్రం నుంచి సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాల మీదుగా జైకేసారం వరకు గల పంచాయతీరాజ్ రోడ్డు మరమ్మతులకు రూ.4.20కోట్లు, రామన్నపేట–లక్ష్మాపురం రోడ్డు మరమ్మతులకు రూ.3.20కోట్లు గత ఆర్థిక సంవత్సరంలో మంజూరయ్యాయి. వివిధ దశల్లో పనులు జరిగాయి. బీటీ రెన్యువల్‌తో పాటు అవసరమైన చోట్ల సీసీ వేశారు. మరమ్మతు పనుల్లో భాగంగా మూలమలుపుల వద్ద రాత్రి సమయాల్లో ప్రయాణించే వాహనదారుల సౌకర్యార్థం స్టడ్స్ (రిఫ్లెక్టింగ్ గ్లాస్ బెడ్స్)ను బిగించారు. వాహనాల వెలుతురుకు స్టడ్‌లోని ఎరుపురంగు మెరుస్తుంది. వైట్ పెయింట్‌తో సైడ్ మార్కింగ్ చేశారు. గ్రామాల చివరన, పాఠశాలల వద్ద వాహనాల స్పీడ్ తగ్గించడానికి వైట్ పెయింట్(థెర్మోప్లాస్టిక్ పెయింటింగ్)తో స్పీడ్ బ్రేకర్లు వేశారు. అదేవిధంగా మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారుల తరహాతో స్పీడ్ బ్రేకర్లు, స్టడ్స్ ఏర్పాటు చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాలు తగ్గుతాయి



రోడ్డు ప్రమాదాల నివారణకు మూలమలుపులు వద్ద ఏర్పాటు చేసిన స్టడ్స్, సైడ్‌మార్కింగ్ వల్ల చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందులు తొలగిపోనున్నాయి. మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలి.

– అప్పం లక్ష్మీనర్సు, సర్పంచ్, సిరిపురం

ఆలేరును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం యాదగిరిగుట్ట మున్సిపాలిటిలోని గుండ్లపల్లిలో రూ.20లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదాద్రి ఆలయ అభివృద్ధి పేరుతో యాదగిరిగుట్ట పట్టణాన్ని పట్టించుకోలేదన్నారు. త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని యాదాద్రి ఆలయానికి తీసుకువచ్చి, త్వరలోనే యాదాద్రి కొండపైకి ఆటోను నడిపించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. పట్టణంలోని పాతగుట్టకు వెళ్లే దారిలో ఉన్న శ్రీసాయిబాబా ఆలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్, బూడిద సురేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, బందారపు భిక్షపతి, సీస కృష్ణగౌడ్, హరీష్ తదితరులున్నారు.



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి: మండలంలోని వేల్పుపల్లి గ్రామంలో ఆయూష్మాన్ ఆరోగ్య భవనాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం రాత్రి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శ్రీవాణిఅమరసింహారెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మధుసూదన్‌రెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ సూర్య ప్రకాశ్, సీహెచ్‌ఓ రాజయ్య, ఎంపీహెచ్ఎస్ దయామణి, ఏఎన్ఎం భాగ్య, చాడ భాస్కర్‌రెడ్డి వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించిన సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు తుమ్మల నగేష్ ఆధ్వర్యంలో గురువారం నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ, పట్టణ అధ్యక్షుడు పాదరాజు ఉమాశంకర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ,కౌన్సిలర్ నల్లమాస సుమ వెంకటేశ్వర్లు, జనగాం కవితనర్సింహ చారి, పట్నం శ్రీను, ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, పట్నం కపిల్, రత్నపురం శ్రీశైలం, వేణు, శివ, ఆంజనేయులు, అశోక్, శ్రీనివాసులు, పరమేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం కర్పూరి ఠాకూర్, మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంగపురం శ్రవన్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, ఎన్నం శివకుమార్, నోముల గణేశ్, భిక్షపతిచారి, అంజయ్యచారి, భారత బాల్‌రాజు, రచ్చ శేఖర్, ప్రభాకర్, కొండ నరేందర్, వంగూరి సిద్ధు, రవి, బాలయ్య, అంబదాసు, మణికంఠ, నిఖిల చింతల ప్రకాశ్, లంగారు లక్ష్మయ్య, సాయి, శ్రీధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : నరేంద్ర మోదీచిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

మోత్కూరు : దాతలు అందిస్తున్న ఉచిత స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దాచారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అండెం రాంరెడ్డి, సత్తమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు రిటైర్డ్ సెక్రటేరియట్ ఉద్యోగి దయాకర్‌రెడ్డి అందించిన స్టడీ మెటీరియల్‌ను పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకుని రావాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు సూరం శ్రీని వాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మోత్కూరు రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ కార్యదర్శి మంగేష్, డైరెక్టర్ అంజయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు భాస్కరాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద

భూదాన్‌పోచంపల్లి : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బేటీ పడాఓ–బేటీ బచాఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలు టీనేజ్‌లో వచ్చే మార్పుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం నాప్కిన్‌కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, డీపీఎంఓ మధుసూధన్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ శ్రీవాణి, రంజిత్‌కుమార్, ఏస్తేరు రాణి, వసంత, ప్రిన్సిపల్ ఇందిర, వైద్యసిబ్బంది సుమతి, అనురాధ, భార్గవి, మనీషా పాల్గొన్నారు.

గ్రేటర్ నల్లగొండ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం

వలిగొండ: విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆరోగ్య సంక్షేమానికి గ్రేటర్ నల్లగొండ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుడు సుధీర్ రాజు గురువారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 400 మంది టెన్త్ విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించేందుకు నగదు డీఈఓకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం మండలంలోని గొల్లపెల్లికి చెందిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకరి కృష్ణ రచించిన 'నా చిన్ని హృదయం' పుస్తకాన్ని డీఈఓ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుంకోజు భాస్కర్, బుస్స రమేష్, ఆనం ప్రసాద్, మిర్యాల దామోదర్, భిక్షపతి, ప్రభాకర్, రమాదేవి, మంజులా, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈఓ నారాయణ రెడ్డి

సంక్షిప్త సమాచారం

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జమ్ముల రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి , ఇట్టపు యాదయ్య, జమ్ముల శ్రీనివాస్, చీరకంటి పెంటయ్య, జమ్ముల కుమార్, చిన్నం వెంకటేశ్, చీరకంటి నరేష్, భువనగిరి కిష్టయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా అశోక్

వలిగొండ: రైతు సంక్షేమ సేవా సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వలిగొండ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన వంగాల అశోక్ గౌడ్ నియామకమయ్యారు. గురువారం ఆలేరులో నిర్వహించిన రైతు సంక్షేమ సేవా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము ప్రేమ్‌సాగర్ యా దవ్‌లు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, వేణుగో పాల్, మహేందర్ నాయక్, శ్రీశైలం పాల్గొన్నా రు.

కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నరేందర్‌రెడ్డి

వలిగొండ: కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వలిగొండ మండలంలోని జాలుకాల్వకు చెందిన మామిడి నరేందర్‌రెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి గురువారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

వక్ఫ్ భూముల పరిరక్షణ పోరాట కమిటీ సభ్యుడిగా హన్మంత్

రామన్నపేట: వక్ఫ్ భూముల పరిరక్షణ పోరాట కమిటీ జిల్లా సభ్యుడిగా రామన్నపేటకు చెందిన కందుల హన్మంత్ ఎంపికైనట్లు జిల్లా కన్వీనర్ ఎంఏ ఇక్బాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యమకారుల ఫోరమ్ మహిళా అధ్యక్షురాలిగా మల్లమ్మ

వలిగొండ : ఉద్యమకారుల మండల మహిళా అధ్యక్షురాలిగా గందమల్ల మల్లమ్మ, కార్యదర్శిగా అయిటిపాముల పుష్పలను, గౌరవ సలహదారులుగా శీలం ఇందిరను నియమిస్తూ గురువారం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టాఫర్ నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో బోడిగ సుదర్శన్, మంటి లింగ స్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన కాసోజు శంకరాచారి ఇటీవల మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని 1995–96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పరామర్శించి రూ. 1.20లక్షల చెక్కును అందజేశారు.

భువనగిరి : పట్టణానికి చెందిన ఆర్ఎస్ఎస్ నగర సహ శారీరక్ ప్రముఖ్ దూస హేమంత్ తండ్రి నర్సింహ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, గీస ఆనంద్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

బీబీనగర్: గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమైందని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని పదవీ విరమణ పొందిన సర్పంచ్‌లను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ స్వాతి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవికుమార్, వైస్‌ఎంపీపీ గణేష్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మి, గణేష్, వసుమతి, లత, సుమతి తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్: సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

రాజాపేట : మండలంలోని చల్లూరు, రేణికుంట గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాలకవర్గ సభ్యులకు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వంచ వీరారెడ్డి, బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఉప సర్పంచులు బింగి శ్రీనివాస్, బూర్గు శేఖర్‌రెడ్డి, కార్యదర్శులు, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని పెద్దకొండూరు, పంతంగి, మందోళ్లగూడెం గ్రామాల్లో గురువారం పాలకవర్గ సభ్యుల సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు సర్పంచ్‌లు, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కాయితి రమేష్‌గౌడ్, బాతరాజు సత్యం, బూరుగు చంద్రకళ, ఎంపీటీసీలు బద్దం కొండల్‌రెడ్డి, బోయ ఇందిర, చెన్నబోయిన వెంకటేశం, ఉపసర్పంచ్‌లు బోరెం ప్రకాష్‌రెడ్డి, బోయ లింగస్వామి, జక్కిడి జయమ్మ, సింగిల్‌విండో డైరెక్టర్లు దూర్క కృష్ణ, బాతరాజు సాయిలు, సప్పిడి వెంకట్‌రెడ్డి, గుండెబోయిన రూపమ్మ, మాజీ సర్పంచ్‌లు బద్దం పాండురెడ్డి, జక్కిడి రాంరెడ్డి, లక్ష్మమ్మ, జక్కిడి సుమిత్రాజయేందర్‌రెడ్డి, పద్మ, చీరిక సంజీవరెడ్డి, బోయ నర్సింహ్మా, అంతటి రమేష్, మాజీ ఎంపీటీసీలు దూడల భిక్షం, సుక్క ముత్తమ్మ, అంతటి అశోక్, బాతరాజు అండాలు పాల్గొన్నారు.

గుండాల : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్పంచ్‌ల వీడ్కోలు సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దార సైదులు, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ బొంగు శ్రీశైలం, సీనియర్ నాయకులు గడ్డమీది పాండరి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీటీసీ సుశీల పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని ఆత్మకూరు(ఎం) సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ గనగాని మాధవి మల్లేషం, ఉప సర్పంచ్ ఎర్ర శోభలతో పాలక వర్గ సభ్యులను గురువారం పలువురు నాయకులు సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, రచ్చ గోవర్ధన్, బొబ్బల అంజిరెడ్డి, నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు ప్రతికంఠం శంతన్‌రాజ్, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, భాస్కర్ చెరుకు శ్రీనివాస్, బుడిగ శేఖర్, ఉగ్గె నరేష్, యాస మురళీ, కిరణ్, ఇందిరాల స్వరూప, ఇందిరాల రాజయ్య కార్యదర్శి గంధమాల హరీష్ యశోద, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర నర్సిరెడ్డి పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : సన్మాన సభలో మాట్లాడుతున్న సర్పంచ్ నగేశ్



రాజాపేట : చల్లూరులో వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న పంచాయతీ పాలకవర్గ సభ్యులు



గుండాల : సర్పంచ్‌లను సన్మానిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పవర్‌లూమ్‌పై తయారైన చేనేత వస్త్రాలను ప్రింటెడ్ చీరలుగా మీడియా ద్వారా అసత్య ప్రచారం చేసి చేనేత పరిశ్రమను నష్టం చేకూర్చిన చేనేత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోచంపల్లికి చెందిన చేనేత నాయకులు గురువారం రాష్ట్ర చేనేత,జౌళిశాఖ కమిషనర్ అలుగు వర్షిణిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 23న పోచంపల్లిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశం ఆధ్వర్యంలో పోచంపల్లిలోని పలు షాపులలో తనిఖీ చేశారన్నారు. అయితే అందులో పవర్‌లూమ్‌పై తయారైన వస్త్రాలను సీజ్ చేసి, వాటిని ప్రింటెడ్ చీరలుగా చిత్రీకరించి షాపుల యజమానులకు హ్యాండ్లూమ్ యాక్ట్ కింద నోటీసులు ఇచ్చారన్నారు. అసత్య ప్రచారంతో వినియోగదారులు సైతం గందరగోళానికి గురై మార్కెటింగ్‌పై తీవ్ర ప్రభావం పడిందని వాపోయారు. ఈ విషయమై విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు తడక రమేశ్, భారత లవకుమార్, సీత లక్ష్మణ్, సూరెపల్లి శ్రీనివాస్, బాలరాజు, మంగళపల్లి రమేశ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న చేనేత నాయకులు

'కూరెళ్ల'కు సన్మానం



కూరెళ్ల విఠలాచార్యను సన్మానిస్తున్న విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు

రామన్నపేట: పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను గురువారం విశ్వబ్రాహ్మణసంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు ఆకవరపు మధుబాబు, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, మండల అధ్యక్షుడు మారోజు అనంతచారి, బొల్లేటి పాండురంగాచారి, ఆకవరం శ్రీనివాసాచారి, గందమోజు దశరథాచారి, శ్రీరామోజు నర్సింహాచారి, మారోజు రాఘవాచారి, కాంజోజు పాండురంగాచారి, శుభకోటి శశికృష్ణమాచారి, వెలకుర్తి నర్సింహాచారి, జానాచారి, పూర్ణాచారి, హేమంత్, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మార్సీని సందర్శించిన ప్లానింగ్ కోఆర్డినేటర్

గుండాల: మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రాన్ని ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో అడ్మిషన్లు, యూడైస్ ప్లాన్‌లో పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. డ్రాబాక్స్‌లోని విద్యార్థుల చైల్డ్ ట్రాక్ క్లియర్ చేయాలని సూచించారు. నూతనంగా ఎమ్మార్సీకి వచ్చిన కంప్యూటర్లను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. ఆయన వెంట ఐఈ కోఆర్డినేటర్ లింగారెడ్డి, సిబ్బంది నరేష్, సీఆర్‌పీ లింగయ్య, సీతారాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

భువనగిరి : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని భువనగిరి పార్లమెంట్ ప్రబారి పొనగంటి పాపారావు, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన భువనగిరి పార్లమెంట్ కోర్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ మేనేజ్‌మెంట్, అసెంబ్లీ మేనేజ్‌మెంట్ కమిటీలతో పాటు ప్రతి బూత్ అధ్యక్షులను, పర్యవేక్షకులను నియమించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్,కేవీఎల్ఎన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

భువనగిరిటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడంతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ప్రతి నెల రూ.10వేలు ఇచ్చి ఆదుకోవాలని ఏఐటీయూసీ, ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందారపు వెంకటేశం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా భువనగిరి టు మోత్కూరు రూట్ టాటా ఏస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా దిమ్మెను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డ్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, నాయకులు తిరుమలేష్, ఇమ్రాన్, రాములు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై అభిప్రాయాలు

ఎలక్షన్ బడ్జెట్

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పార్లమెంట్ ఎలక్షన్ల కోసం ప్రవేశపెట్టి బడ్జెట్ లా ఉంది. కార్మికులను, రైతులను, మహిళలను, ఉద్యోగులను ఆకర్షించే ప్రయత్నం చేశారు.

– పన్నాల బాల్‌రెడ్డి, ఎకనామిక్స్ లెక్చరర్, భూదాన్‌పోచంపల్లి

ఆశా కార్యకర్తలకు నిరాశ

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆశా కార్యకర్తలకు నిరాశే మిగిలింది. బడ్జెట్‌లో ఆశా కార్యకర్తల సంక్షేమ ప్రస్తావనే లేదు.

– రావుల సంతోష, భూదాన్‌పోచంపల్లి

రైతాంగానికి అధిక ప్రాధాన్యం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.1.27లక్షల కోట్ల నిధులు కేటాయించడం హర్షనీయం. బడ్జెట్‌లో రైతాంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు.

– బాతరాజు సంజీవ, చౌటుప్పల్

స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తుర్కపల్లి: మండలంలోని కస్తూరిబా పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించి అలరించారు. కా ర్య క్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకరించాలి

అడ్డగూడూరు : సీనియర్ సిటీజన్‌ల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ గురువారం సీనియర్ సిటీజన్ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయ, ఎస్ఐ నాగరాజులకు వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్ మండల అధ్యక్షుడు కానుగు రాము, కార్యదర్శి బైరెడ్డి రాంరెడ్డి పలువురు సీనియర్ సిటీజన్స్ తదితరులు పాల్గొన్నారు.